ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 01.10.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. పదవుల కోసం కాక, పౌరసేవే లక్ష్యంగా పనిచేసే యువత సివిల్ సర్వీసుల్లోకి రావాలని **UPSC** శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు.

2. పరిశుభ్రత కేవలం ఒక రోజు ప్రచారానికే పరిమితం కాకుండా, రోజువారీ బాధ్యతగా మారాలని కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ అన్నారు.

3. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు న్యూఢిల్లీలో జరిగే రక్షణ ఖాతాల విభాగం 279వ వార్షికోత్సవానికి హాజరవుతారు.

4. ఆసియా క్రీడల్లో శ్రీలంకతో జరుగుతున్న పురుషుల క్రికెట్ సెమీఫైనల్‌లో భారత జట్టు 7 వికెట్ల నష్టానికి 169 పరుగులు చేసింది.

**DAY PM - UPSC**

న్యూఢిల్లీలోని భారత మంటపంలో జరిగిన యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకల్లో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ.. వందేళ్ల ప్రయాణంలో తరాలు, సాంకేతికత మారినా యూపీఎస్సీపై ప్రజల్లో ఉన్న నమ్మకం చెక్కుచెదరలేదని అన్నారు. పదవుల కోసం కాక, పౌరసేవే లక్ష్యంగా పనిచేసే యువత సివిల్ సర్వీసుల్లోకి రావాలని మోదీ పిలుపునిచ్చారు.

21వ శతాబ్దపు భారతదేశం "ప్రజానుకూల , క్రియాశీల, సుపరిపాలన" అనే ప్రధాన సూత్రంతో సరికొత్త పని సంస్కృతి వైపు వేగంగా అడుగులు వేస్తోందని తెలిపారు.

బైట్ ... ప్రధానమంత్రి, మోదీ

కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ.. . గత 12 ఏళ్లలో నియామకాల సంఖ్య, పారదర్శకత గణనీయంగా పెరిగాయన్నారు. 1926లో ప్రారంభమైన **UPSC** వందేళ్ల ప్రయాణానికి గుర్తుగా ప్రధాని మోదీ స్మారక నాణెం , ప్రత్యేక తపాలా బిళ్ళ , పుస్తకాన్ని ఆవిష్కరించారు.

**NSD**

**PM WILDLIFE WEEK**

ప్రకృతి సమతుల్యతను కాపాడుతూ , భవిష్యత్ తరాలకు విలువైన వారసత్వాన్ని అందించేందుకు అడవులు , వన్యప్రాణులను పరిరక్షించడం అత్యవసరమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 2026 వన్యప్రాణి వారోత్సవాల సందర్భంగా ప్రధానమంత్రి వన్యప్రాణులను, వాటి ఆవాసాలను రక్షించడంలో ప్రజలు తమ వంతు సహకారం అందించాలని కోరారు. వన్యప్రాణి కారిడార్లను గుర్తించి , పరిరక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం , రాష్ట్రాల సహకారంతో నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. ప్రాజెక్ట్ చీతా విజయాన్ని ఉదహరిస్తూ, గత దశాబ్ద కాలంలో వన్యప్రాణుల పరిరక్షణలో భారత్ సాధించిన విజయాలను గుర్తు చేశారు. అంతర్జాతీయ బిగ్ క్యాట్ అలయన్స్ ద్వారా పెద్ద పులుల పరిరక్షణలో భారత్ పోషిస్తున్న పాత్రను కూడా ప్రధానమంత్రి ప్రముఖంగా ప్రస్తావించారు.

**NSD**

**MEGHWAL - SWACHHATA CAMPAIGN**

ఈరోజు న్యూఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ సమాధి వద్ద జరిగిన 'స్వచ్ఛత హి సేవా 2026' ప్రచార కార్యక్రమంలో కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి... పరిశుభ్రత కేవలం ఒక రోజు ప్రచారానికే పరిమితం కాకుండా, రోజువారీ బాధ్యతగా మారాలని అన్నారు. దేశాన్ని పరిశుభ్రంగా ఉంచాలనే సంకల్పంతో పరిశుభ్రత ఇంటి నుంచే ప్రారంభమై , కార్యాలయాలు, పరిసరాలు, బహిరంగ

ప్రదేశాల వరకు విస్తరించాలని పేర్కొన్నారు. 2014 నుంచి రైల్వే స్టేషన్లు, బహిరంగ ప్రదేశాలతో సహా దేశవ్యాప్తంగా పరిశుభ్రత గణనీయంగా మెరుగుపడిందని అన్నారు. తాము సృష్టించే వ్యర్థాల పరిశుభ్రతకు వ్యక్తిగత బాధ్యత తీసుకోవాలని మహాత్మా గాంధీ చెప్పిన మాటల్ని గుర్తుచేసుకున్నారు. పరిశుభ్రత సందేశాన్ని వ్యాప్తి చేయడంలో పిల్లలు , యువత కీలక పాత్ర పోషించాల్సిన అవసరముందని మంత్రి అన్నారు.

**NSD**

**PM-SPEAKS TO SMIT FAMILY**

ఫ్లైదుబాయ్ విమానంలో ప్రాణాలకు తెగించి వందలాది మంది ప్రయాణికులను కాపాడిన కెప్టెన్ స్మిత్ మచ్చార్ కుటుంబంతో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఈరోజు ఫోన్లో మాట్లాడారు. స్మిత్ భార్య, ఆయన తల్లిదండ్రులతో మాట్లాడిన ప్రధాన మంత్రి.. కెప్టెన్ స్మిత్ చూపించిన సమయస్ఫూర్తిని, ధైర్యాన్ని మెచ్చుకున్నారు. గాయాలైనా సరే వెనక్కి తగ్గకుండా, ప్రాణాలను పణంగా పెట్టి వందలాది మంది ప్రయాణికులను కాపాడి నిజమైన భారతీయుడి వీరత్వాన్ని చాటారని అన్నారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కెప్టెన్ స్మిత్ తొందరగా కోలుకోవాలని ప్రార్థించారు.

బైట్ ... ప్రధానమంత్రి మోదీ

**NSD**

**RAJNATH DEFENCE ANNUAL DAY**

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు న్యూఢిల్లీలో జరిగే రక్షణ ఖాతాల విభాగం ( DAD) 279వ వార్షికోత్సవానికి హాజరవుతారు. ఈ సందర్భంగా , భారత సైన్యం ఆర్థిక సమాచార వ్యవస్థను సక్షమ్ వేదికతో అనుసంధానించడం , రక్షణ మంత్రిత్వ శాఖ కోసం నూతనంగా తీర్చిదిద్దిన జాతీయ సంకలన వ్యవస్థ, రక్షణ మంత్రిత్వ శాఖలో ట్రెజరీ-సింగిల్ అకౌంట్ చెల్లింపులను ప్రవేశ పెట్టేందుకు పేమెంట్ రౌటింగ్ వంటి DAD కి చెందిన పలు ఐటీ కార్యక్రమాలను ప్రారంభిస్తారు. 2026 రక్షణ వ్యయంపై సమగ్ర గణాంక హ్యాండ్‌బుక్, 2025-2026 సంవత్సరానికి సంబంధించిన మార్కెట్ ఇంటెలిజెన్స్ నివేదికతో సహా పలు ప్రచురణలను కూడా విడుదల చేస్తారు.

NSD

**TEXTILE CONCLAVE**

జౌళి రంగంలో అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాలపై చర్చించేందుకు ఈరోజు న్యూఢిల్లీలో వస్త్ర సదస్సు జరు గుతుంది. న్యూఢిల్లీలో నిన్న జరిగిన విలేకరుల సమావేశంలో లఘు ఉద్యోగ్ భారతి జాతీయ ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్ గుప్తా మాట్లాడుతూ... ఈ సదస్సు దేశ వ్యాప్తంగా వస్త్ర రంగానికి అనుబంధంగా ఉన్న 400 సూక్ష్మ, చిన్న పరిశ్రమలను ఒకచోట చేర్చుతుందని తెలిపారు. కేంద్ర వస్త్ర పరిశ్రమల శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ఈ సదస్సును ప్రారంభిస్తారని తెలియజేశారు. వివిధ దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య తెలిపారు. వస్త్ర రంగానికి సంబంధించిన ప్రభుత్వ దార్శనికత , విధానాలు, పథకాల గురించి సదస్సులో పాల్గొనేవారికి వివరిస్తారని గుప్తా చెప్పారు. వస్త్ర రంగం దేశవ్యాప్తంగా సుమారు 4.5 కోట్ల మందికి ఉపాధి కల్పిస్తోందని ఓం ప్రకాష్ తెలిపారు.

NSD

**ASIAN-GAMES CRICKET**

ఆసియా క్రీడల్లో శ్రీలంకతో జరుగుతున్న పురుషుల క్రికెట్ సెమీఫైనల్‌లో భారత జట్టు నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 169 పరుగులు చేసింది. కొరోగి స్పోర్ట్స్ పార్క్ లో టాస్ గెలిచిన శ్రీలంక బౌలింగ్ ఎంచుకోగా, భారత్ బ్యాటింగ్ చేసింది. ఇషాన్ కిషన్ 46 బంతుల్లో 5 సిక్సర్లు, 4 ఫోర్లతో అజేయంగా 80 పరుగులు చేసి జట్టుకు భారీ స్కోరు అందించాడు. శ్రీలంక బౌలర్లలో తరిందు రత్నాయకే, సహన్ అరాచ్చిగే రెండేసి వికెట్లు తీశారు. శ్రీలంక ఫైనల్ చేరాలంటే 170 పరుగులు చేయాల్సి ఉంది. ఈ మ్యాచ్ విజేత శనివారం జరిగే ఫైనల్లో స్వర్ణ పతకం కోసం పాకిస్థాన్‌తో తలపడుతుంది.

NSD

**FUR REV DAY ASIAN GAMES**

జపాన్ లో జరుగుతున్న ఆసియా క్రీడల్లో ఈరోజు పురుషుల స్కిఫ్ ఈవెంట్‌లో మను ఫ్రాన్సిస్, ప్రిన్స్ కురిసింకల్ నోబుల్ రజత పతకాన్ని కైవసం చేసుకోవడంతో , 2026 ఆసియా క్రీడలలో భారత్ తన తొలి సెయిలింగ్ పతకాన్ని కైవసం చేసుకుంది. స్క్వాష్‌లో , మహిళల టీమ్ సెమీ ఫైనల్‌లో భారత్ కాంస్య పతకం సాధించింది. సెపక్ తక్రాలో పురుషుల క్వాడ్రంట్ ఈవెంట్‌లో వియత్నాంను 2-0 తేడాతో ఓడించి సెమీఫైనల్స్‌కు దూసుకెళ్లిన భారత్ , కాంస్య పతకాన్ని

ఖాయం చేసుకుంది. పురుషుల హాకీ సెమీ-ఫైనల్‌లో , భారత్- పాకిస్థాన్‌తో తలపడనుంది. భారత జట్టు ఫైనల్‌లో తన స్థానాన్ని ఖాయం చేసుకునే లక్ష్యంతో ఉంది. ఇదిలా ఉండగా , భారత మహిళల హాకీ జట్టు ఇప్పటికే చైనాతో జరిగే ఫైనల్ పోరులో తన స్థానాన్ని ఖరారు చేసుకుంది. 10 స్వర్ణాలు, 22 రజతాలు, 30 కాంస్యాలతో సహా భారత్ సాధించిన మొత్తం పతకాల సంఖ్య 62కు చేరింది.

**NSD**

**IMD WEATHER**

కర్ణాటక, కేరళం, మాహే, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్ ప్రాంతాలలో ఈరోజు ఉరుములు , మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపురలో కూడా ఈరోజు ఇలాంటి పరిస్థితులే ఉంటాయని పేర్కొంది. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్ , అస్సాం, మేఘాలయలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

NSD

**DEFENCE MINISTRY - MILITARY NURSING**

సైనిక నర్సింగ్ సేవల 101వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా , వందేళ్లకు పైగా సైనికులు , వారి కుటుంబాల సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న నర్సింగ్ సిబ్బందికి రక్షణ మంత్రిత్వ శాఖ గౌరవ వందనం సమర్పించింది. 'చిరునవ్వుతో సేవ' అనే స్ఫూర్తితో, అంకితభావంతో ఆరోగ్య సంరక్షణ రంగంలో సేవ చేస్తూ , నర్సింగ్ సిబ్బంది మానవత్వానికి ఉదాహరణగా నిలుస్తున్నారని మంత్రిత్వ శాఖ సామాజిక మాధ్యమ పోస్ట్‌లో పేర్కొంది.

**NSD**

**SC FIRE CRACKERS**

దీపావళికి ముందు బాణసంచాపై పూర్తి నిషేధాన్ని సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. దీపావళి సమయంలో కొన్ని రకాల బాణసంచా వాడకాన్ని అనుమతిస్తామని , నిర్దిష్ట సమయ పరిమితులను విధిస్తామని జస్టిస్‌లు MM సుందరేష్, పిబి వరలేలతో కూడిన ధర్మాసనం

సూచించింది.

**NSD**

**PM RAMNATH KOVIND**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ రాష్ట్రపతి తన సుదీర్ఘ ప్రజా జీవితంలో రాజ్యాంగ విలువలకి కట్టుబడి దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం పాటుపడ్డారని కొనియాడారు.

**NSD**

**BISHAL DP-I 01.10.2026**

## DAY PM - UPSC

Prime Minister Narendra Modi has said that over the 100-year journey of UPSC, the generations, governments, technology, and syllabi have changed but the trust in this institution remains as unwavering as ever. Addressing the Centenary Celebrations of the Union Public Service Commission (UPSC) at Bharat Mandapam in New Delhi today, Mr Modi stressed on the need to bring young people into public services who are drawn not to public office, but to public service. He said, today, 21st-century India is moving forward with a new work culture and its core principle is Pro-People, Pro-Active, Good Governance.

**Byte - Narendra Modi**

Minister of State for Personnel, Public Grievances and Pensions Dr. Jitendra Singh said that UPSC has achieved several milestones and added many new dimensions during the last twelve years. He said, the number of government appointments made through UPSC has increased, transparency in the recruitment system has also improved, leading to greater public trust. Dr. Singh highlighted that approximately 65 thousand appointments were made through the UPSC during the NDA's 12-year tenure, compared with around 45 thousand appointments during the UPA's ten-year tenure. The Minister said that today, UPSC has become a role model for recruitment agencies across the country and the world.

(**Byte - Dr. Jitendra Singh)**

The programme marks the culmination of year-long celebrations that commenced on 1st October last year, commemorating 100 years since the establishment of the UPSC in 1926. On the occasion, Prime Minister Modi released a UPSC Centenary Commemorative Coin, a Commemorative Stamp and a Book titled '100 Landmark Judgements- Shaping the Policies

of UPSC and Public Service Commissions in India.

<><>ANUPAM/DIPENDRA/1149

**SHUKLA MP-I 01.10.2026**

**RAJNATH-DEFENCE ANNUAL DAY**

Defence Minister Rajnath Singh will attend the 279th Annual Day of the Defence Accounts Department (DAD) in New Delhi today. On the occasion, the Defence Minister is scheduled to launch various IT initiatives of DAD. These include the integration of the Indian Army Financial Information System with the Department’s SAKSHAM platform, the revamped National Compilation System for the Ministry of Defence and the Payment Routing and Integrated System Management Platform for introducing Treasury-Single Account Payments in the Ministry of Defence. Mr Singh will also release a number of publications, including the Comprehensive Statistical Handbook on Defence Expenditure 2026, the Department’s in-house Hindi magazine and the Market Intelligence Report for the year 2025-2026.

**CB/SHIVANG/0535**

**SHUKLA MP-I 01.10.2026**

**TEXTILE CONCLAVE**

New Delhi will host a textile conclave today to discuss emerging technologies in the textile sector. Addressing a press conference in New Delhi, National General Secretary of Laghu Udyog Bharti, Om Prakash Gupta said, the conclave will bring together 400 micro and small industries associated with the textile sector from across the country. He informed that Union Textile Minister Giriraj Singh will inaugurate the conclave. Mr Gupta added that Free Trade Agreements with different countries are expected to open up new markets, which will be a key topic of discussion at the event. Mr Gupta said the participants will be briefed about the government's vision, policies and schemes related to textile sector. He said that the textile sector is providing employment to around 4.5 crore people across the country.

**(BYTE - OM PRAKASH GUPTA)**

**SHUKLA DP-I 01.10.2026**

**PM-SPEAKS TO SMIT FAMILY**

Prime Minister Narendra Modi today spoke to the wife and parents of

Captain Smit Machchhar. Official Sources said, the Prime Minister applauded the bravery of Captain Smit, which saved hundreds of lives. Mr Modi also stressed that Indian missions are providing all possible help.

**<><>ANUPAM/1035**

**BISHAL DP-I 01.10.2026**

**PM - WILDLIFE WEEK**

Prime Minister Narendra Modi has said that safeguarding forests and wildlife is essential for maintaining nature's balance and securing a valuable legacy for future generations. In his message on the occasion of Wildlife Week 2026, Mr Modi urged citizens to contribute towards protecting wildlife and their habitats. The Prime Minister emphasized that connected habitats and wildlife corridors are essential for the safe movement of animals and maintaining ecological balance. He said that central government, in collaboration with the states, is continuously working to identify and conserve wildlife corridors. Prime Minister Modi highlighted India's achievements in wildlife conservation over the past decade, citing the success of Project Cheetah. He also mentioned conservation efforts for species such as the Great Indian Bustard, rhinoceros, river dolphin and snow leopard. Mr Modi also highlighted India's role in promoting global cooperation for big cat conservation through the International Big Cat Alliance**.** <><>DIPENDRA/1117

**SHUKLA DP-II 01.10.2026**

**FUR REV. DAY ASIAN GAMES**

India began Day 12 of the Asian Games 2026 with hopes of adding more medals to their tally today, with several key events lined up across disciplines. India bagged their first sailing medal at the 2026 Asian Games as Manu Francis and Prince Kurisinkal Noble claim silver in the men's skiff event, finishing just behind China. Across nine races over recent days, Francis and Noble demonstrated impressive consistency, collecting 23 total points and claiming a victory in one of the races to seal the silver spot.

In squash, India settled for a bronze medal after losing 1-2 to Hong Kong in the women's team semifinal. Meanwhile, in sepaktakraw, India assured itself of at least a bronze medal after defeating Vietnam 2-nil in the men's quadrant event to advance to the semifinals.

In Men's hockey semi-final, India will take on arch rivals Pakistan in a highly anticipated clash. The Indian team will be aiming for a win to secure its place in the final. Meanwhile, The Indian women's hockey team has

already secured its place in the gold-medal match against China.

In Cricket, defending champions India return to action as Shreyas Iyer and company will face Sri Lanka in the men's semi-final. India will look to secure a victory and move one step closer to defending their Asian Games title. Elsewhere, Indian athletes will be competing across a wide range of sports, including shooting, judo, track cycling, golf, canoe slalom, taekwondo, tennis, sepak takraw, rugby sevens and sport climbing. India's overall tally has reached 62, including 10 gold, 22 silver and 30 bronze.

**RUPESH/NET/0956**

**SHUKLA** **MP-I** **01-10-2026**

**IMD - WEATHER**

India Meteorological Department (IMD) has forecast heavy rainfall along with thunderstorms and lightning over Coastal Karnataka, Kerala, Mahe, Interior Karnataka, Tamil Nadu, Puducherry and Karaikal today. The IMD predicted similar conditions Nagaland, Manipur, Mizoram, and Tripura today. The Weather Agency said that Rayalaseema, Coastal Andhra Pradesh, Odisha, Arunachal Pradesh, Assam and Meghalaya are likely to witness thunderstorms accompanied by gusty winds and lightning.

**ARZOO/0648**